



భరద్వాజ విశ్రాంతిగా పడకమీద వాలాడు. హడావుడి, అలజడి అంతా పూర్త యింది. ఇక అంతా విశ్రాంతే. విజయవంతంగా ఏ రిమార్కు లేకుండా 35 సంవత్సరాల సర్వీసు ముగించి జీవితంలో మరో ముఖ్యమైన భాగానికి చేరుకున్నాడు. అంతా సవ్యంగా జరిగిపోయింది. ఎన్ని సందర్భాలలో ఎంత ఆవేదన పడినా — ఆందోళన చెందినా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నా అన్నీ సవ్యంగా ఎదుర్కొని నిలబడ్డాడు. తన బాధల నీడలు చేసే వృత్తి మీద పడనీయలేదు. సర్వీసులో ఉండగానే అమ్మాయి పెళ్ళి చేశాడు. మగపిల్లలిద్దరూ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. వాళ్ళ గురించిన దిగులు లేదు. మనసుకు నచ్చినా నచ్చకపోయినా కష్టమైనా, నిష్ఠూరమైనా చివరివరకు నిబ్బరంగా వృత్తిని కొనసాగించాడు. ఇక తన జీవితం తన ఇష్టం. ఇష్టమైన వ్యాసంగాన్ని ఎంచుకుని ప్రశాంతంగా విశ్రాంతిగా శేషజీవితం గడిపెయ్యవచ్చు.

సీలింగ్‌కి గిరగిర సన్నగా శబ్దం చేస్తూ తిరుగుతున్న ఫ్యాను వంక చూస్తూ ఆలోచిస్తున్నాడు భరద్వాజ. కళ్ళు మూసుకుని ప్రశాంతంగా నిద్రపోవాలనుకున్నాడు. నిద్ర రావటం లేదు. మనసంతా ఆనందంగా, అలజడిగా ఉంది. తృప్తిగా ఉంది మళ్ళీ అంతలోనే ఏదో తోచనితనం — ఎందుకో వెలితి. జీవితం అకస్మాత్తుగా కాకపోయినా ఒక స్థితిలోంచి మరో స్థితిలోకి మారేటప్పుడు మనసు జీర్ణించుకోలేని చిత్రమైన భావ పరంపర. భరద్వాజ నిర్లిప్తంగా నవ్వుకున్నాడు. మానవ మనస్తత్వంలోని ఊహాకందని వింత పోకడ.

"కస్తూరీ!" నిద్రపోతున్న కస్తూరిని లేపాలనుకున్నాడు. ఈ రాత్రి మరీ ఒంటరితనం తోచనితనం తనను వేధిస్తున్నాయి. భార్యతో ఏమన్నా కబుర్లు చెప్పుకుందామనిపించింది. ఆమె మంచి నిద్రలో ఉంది. లేవలేదు. 'అదృష్టవంతురాలు. పగలంతా బొంగరంలా పనులతో తిరుగుతూ హడావుడిగా ఉంటుంది. పడుకుంటే మరి తెల్లారి 5 గంటల వరకూ మిన్ను విరిగి మీద పడినా లేదు'. లేపే ప్రయత్నం విరమించుకుని కస్తూరి వంక చూశాడు. బాగా అలసి పోయిందేమో హాయిగా నిద్రపోతోంది. మనిషి వడిలిపోయినట్లుంది. వడిలిన మందారమొగ్గలాటి పెదవులు దీర్ఘ నిశ్వాసాలకు కొద్దిగా తెరుచుకుని అదురుతున్నాయి.

బాగా ఒళ్ళు వచ్చింది. మనిషిలో వార్ధక్య చిహ్నాలు కనిపిస్తున్నాయి. 'ఆ రంగు, ఆ అందం అంతా ఏమైపోయిందో —ఎంత చక్కగా ఉండేది కస్తూరి. ఏమిటిల్లా అయిపోయింది' చాలా కాలం తరువాత ఇల్లాల్ని తీరుబడిగా, పరిశీలనగా చూస్తూ విస్మయంగా అనుకున్నాడు.

తనను కట్టి పడేసిన ఆ వాలుజడ ఏమైపోయిందో. నెరిసిపోయిన పల్చని తలకట్టు వికృతంగా గాలికి ఎగురుతోంది. తనకంటె కస్తూరి ఆరు సంవత్సరాలు చిన్న అయినా తనూ పెద్దదైంది కదా వయసు ప్రభావం శరీరం మీద ఉంటుంది కదా!

చిన్ననాటి సుందర దృశ్యాలను గుర్తు చేసుకోవాలని చూస్తున్నాడు భరద్వాజ. పెళ్ళినాటి కస్తూరిని మనసులోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. ఒక అందమైన భావం అంతరంగాన్ని తాకింది కాని కస్తూరి నాటి రూపం సంపూర్ణంగా మనసులో నిలవటం లేదు.

భరద్వాజకు నిద్ర రావటం లేదు. ఏమీ తోచటం లేదు. రాత్రి నిశ్శబ్దంలో ఒంటరితనపు దిగులు మనసు నిండా మంచులా పేరుకుంటోంది. పడక మీంచి లేచి వెళ్ళి మంచినీళ్ళు తాగాడు. తోచక ఇల్లంతా నిశ్శబ్దంలో ఒక గదిలోంచి మరొక గదిలోకి తిరిగాడు. 'వాళ్ళుంటే సందడిగా ఉండేది' దూరంలో ఉన్న పిల్లల్ని తలచుకుంటూ వచ్చి హాల్లో కూర్చున్నాడు. అర్ధరాత్రి ఏదో పోగొట్టుకున్నవాడిలా ఒక్కడే అలా నీరసంగా కూర్చొని ఉండటం అతనికే ఆశ్చర్యమనిపించింది. పగలు, రాత్రి —నిద్రలో, మెలకువలో అనేక సమస్యలతో —ఆలోచనలతో కిక్కిరిసిపోయి ఉండే బుర్ర ఖాళీగా శూన్యంగా ఉంది. ఆ వెలితిని భర్తీ చేయడానికి ఏవేవో ఆలోచనలు లోపలికి చొచ్చుకు రావాలని చూస్తున్నాయి. ఎంతకూ రాత్రి తరగటం లేదు. భరద్వాజ దృష్టి గోడకు వేలాడుతున్న ఫోటో మీద నిలిచింది. లేచి దగ్గరగా వెళ్ళి తల పైకెత్తి చూశాడు. ఫోటో చాలా ఎత్తుగా ఉంది. మసక వెలుగులో స్పష్టంగా కనపడటం లేదు. భరద్వాజ లైటు వేశాడు. స్టూలు ఎక్కి బలమైన ఇనుప తీగకు వేలాడుతున్న ఫోటోని కిందకు దించాడు. దుమ్ము, ధూళి దులిపి వెళ్ళి గది మధ్యలో లైటు కింద కూర్చున్నాడు. బరువైన పాతకాలపు ఫ్రేంలో ఉన్న తన పెళ్ళినాటి ఫోటో అది. అందులో తాతగారు, నాయనమ్మ, అమ్మ, నాన్నగారు, తను, కస్తూరి ఉన్నారు.

ఒక స్మృతి వీచిక భరద్వాజ గుండెల్ని తాకింది. గుండె గొంతుకలోకి వచ్చినట్లైంది. తల్లిదండ్రుల తలపు భరద్వాజ అంతరంగాన్ని కుదిపింది. అప్రయత్నంగా ఆ ఫోటోని హృదయానికి హత్తుకున్నాడు. కళ్ళలో నీరు చిప్పిల్లింది. ఒక్కసారిగా జ్ఞాపకాలేవేవో వెల్లువలా ముంచెత్తసాగాయి. వాటిని వరుసక్రమంలో పేర్చి గుర్తు చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. కాని కుదరటం లేదు.

మనసు అనే అద్భుత పదార్థం మనిషి మాట వినటం లేదు. ఒక్కసారిగా స్మృతిసాగరంలోకి దూకి ఈత రాని మనిషిలా ఉక్కిరిబిక్కిరౌతూ అలలమీద తేలి, తేలిపోతూ అటు, ఇటు ఆటుపోట్లకు గురౌతూ మునుగుతూ తేలుతూ ఒడ్డుకు పోతోంది. నిర్లిప్తమైన బాహ్యాస్థితిలో కళ్ళు మూసుకుని రాయిలా కూర్చున్న భరద్వాజ అంతరంగం అంతులేని అలజడికి గురౌతోంది.

కొత్త, కొత్త ఆలోచనలు, ఆందోళన కలిగించే, దుఃఖాన్ని పుట్టించే విషాద ఉదంతాలు చుట్టుముట్టి తీవ్రమైన హృదయవేదనకు గురి చేస్తున్నాయి. నాయనమ్మ పోయేసరికి తను చిన్నవాడు. ఆవిడ రూపం కూడా అంతగా తనకు గుర్తు లేదు కానీ తాతగారు బాగా గుర్తు. ఆయన స్ఫురద్రూపి, నిలువెత్తు మనిషి. ఖద్దరు తప్ప కట్టేవారు కారు. గాంధేయవాది. అచ్చం ఆ తరం మనిషే.

అరవయ్యో ఏట ఆయన పోవటం తనకు బాగా గుర్తు. అప్పుడు నాన్నగారు పడిన బాధ ఇంతాఅంతా కాదు. కొన్ని సంవత్సరాల వరకు ఆయన ఆ దుఃఖాన్ని మరిచిపోలేక పోయారు. మనసు క్షణం ఆగింది. జీవకళతో తాతగారి రూపాన్ని గుర్తు చేసుకోవాలని ప్రయత్నించాడు. మనో నేత్రానికి ఒక స్మృతి అందింది కాని ఆయన సజీవమూర్తి ఆవిష్కరింపబడలేదు.



నిన్న స్టీలు సామాన్లమ్మాయి కనిపించిందండి అంది స్రవంతి
"ఎక్కడ కనిపించిందేమిటీ? అడిగాడు భర్త మురళి.
"బట్టల కొట్టు దగ్గర" చీరకొని బయటికి వస్తుంటే మీ ఇంటికెప్పుడు రమ్మంటారూ? అనిఅడిగింది చెప్పింది స్రవంతి.

భరద్వాజ ఆలోచన మార్చుకోవాలనుకున్నాడు. వాస్తవాన్ని గురించి —పిల్లల గురించి ఆలోచించి మనసును కాస్త విశ్రాంతి పరచాలనుకున్నాడు. అది క్షణికం మాత్రమే. లిప్తమాత్రలో ఎక్కడో మధురమైన స్మృతిచిత్రంతో మొదలైన భావం మరెక్కడో గుండెను బరువెక్కించే విషాద జ్ఞాపకంలో చిక్కుకుపోయి వికల మనస్కుడౌతున్నాడు. భరద్వాజ చాలా సేపు మనసును ఆలోచనారహితంగా ఉంచాలని ప్రయత్నించాడు. ఊహూ... అల మీంచి అల —అది అణిగిపోకుండానే మరో ముంచివేసే కెరటం... భరద్వాజ మనసు కల్లోల సాగరమే అయింది.

అర్ధరాత్రి నీరవనిశ్శబ్దంలో నిద్రిస్తున్న సమాధులను తవ్వేపోస్తున్న అతనిలోని మనసు అతన్నే భయవిభ్రుతుడ్ని చేస్తోంది భరద్వాజ లేచి పడక గదిలోకి వచ్చాడు. మసకవెలుగులో గాఢంగా నిద్రిస్తున్న భార్యలోని అచేతనత్వం క్షణకాలం అతని అంతరుణాన్ని వణికించింది ఆమె శరీరంనిద్రిస్తున్న మనిషి శరీరంలా అనిపించటంలేదు. జీవరహితమైన జడత్వం ఆమె స్థితిలో స్ఫురించి భరద్వాజ నిలువునా చలించిపోయాడు. కసూరి ని లేపాలనుకుని ఆగిపోయాడు ఆమె దీర్ఘనిశ్వాసం పాముబుసలా వినిపించి ఉలిక్కిపడ్డాడు.

మంచినీళ్ళు తాగి తేరుకుని పడక మీద వాలాడు. అతనిలో చెలరేగుతున్న అశాంతి అతనికే ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మనసు నిండా ఎందుకో తీరని వెలితి. అసంతోషం అవిశ్రాంతి... ఇంతకాలం తన శరీరానికి కాని ఆలోచనకు కాని విశ్రాంతి అనేదిలేదు. విరామమెరుగని నిరంతర పరిశ్రమ జీవితాన్ని, ఇతర జీవితబంధాన్ని పెద్దగా పట్టించుకోనీయని ఒత్తిడి తపన. మెట్టు మెట్టుగా పైకి పోవాలని ఆశ. ఆగి విశ్రాంతి తీసుకుంటే ఎక్కడ వెనుకపడి పోతానోనన్న ఆరాటం వృత్తిపరమైన విషయాలు వైఫల్యాలు.. ముప్పై అయిదు సంవత్సరాలు అతి ముఖ్యమైన విలువైన జీవితకాలమంతా అధిక శాతం ఇలాగే గడిచిపోయింది.

ఇంటి గురించి పిల్లల గురించి తనుపెద్దగా తాపత్రయ పడిందిలేదు. ఆ వ్యవహారాలన్ని

పోయినా ఇంటి వ్యవహారాలలో తనుదిట్ట. అందుకే ఆ అంశం ఆమెకే వదిలి తను బయటి లోకానికే అంకితమైపోయాడు. ఉద్యోగం, ప్రమోషన్లు.. అదే జీవిత ధ్యేయంగా గడిపాడు. ఇక ఆ నిరంతర పోరాటం నుండి బయటపడి హాయిగా విశ్రాంతి తీసుకోవాలనుకున్నాడు. పరిణామ క్రమంలో సహజంగా వచ్చే మార్పుల్ని ఆనందంగానే ఆహ్వానించాడు. పదవీ విరమణ అంటే చాలామంది బాధపడతారు. జీవితమే అయిపోయినట్లు దిగులుపడతారు. మీరేమిటింత ఆనందంగా ఉన్నారు. మిమ్మల్ని చూసి చాలా నేర్చుకోవాలండీ అన్నారు తన జూనియర్లు.

రిటైర్‌మెంట్ అంటే గవర్నమెంటు మనమింక సర్వీసుకు పనికిరామని పంపేస్తోందన్న నిస్పృహ కలగకుకూడదు. మనిషి తనుగా తన కోసం తనుబ్రతకగల అవకాశం అప్పుడే లభిస్తుంది. స్వేచ్ఛగా బాదరబందీలు లేకుండా మన రెండో బాల్యం ఆనందంగా గడపటానికి ప్రయత్నించాలి' అన్నాడు తను. అవును కొత్తలో ఇలాగే ఏదో పోగొట్టుకున్నట్లు వెలితిగానే ఉంటుంది. ఆహంగు హడావిడి వుండవుకదా అలవాటు పడాలి.

కిటికీలోంచి బయట కరిగిపోతున్న రాత్రిలోకి చూస్తూ మాటవినని అలా గాలికి వదిలేసి గడిపాడు భరద్వాజ.

'ఏమయ్యా రామారావు... నిన్న పార్కుకి రాలేదేం...?'' 'నిన్నేకాదు... ఈరోజూ రాలేననుకున్నానోయ్..' అంటూ వచ్చి భరద్వాజ ఎదురుగా ఉన్న మరో సిమెంటు బెంచీ మీద కూర్చున్నాడు రామారావు. రిటైర్డ్ టీచర్ రామారావుతో మునుపు వున్న పరిచయం ఈ మధ్య తనూ రటైరయ్యాక స్నేహంగా మారింది సాయంత్రాలు పార్కుకి వచ్చి కాలక్షేపం చేయటం అలవాటు చేసుకున్నాడు. పార్కులో పిల్లలు ఆడుకుంటున్నారు. దగ్గరలోవున్న కాలేజీ స్టూడెంట్స్ కాసేపు సరదాగా చెట్లమీడలో తిరిగి వెళ్ళిపోతున్నారు. ఎదురుగా ఉన్న ఓంకారక్షేత్రం నుండి సుందరకాండ వినిపిస్తోంది. అక్కడ ఏదో ఒక సత్కాలక్షేపం రోజై ఉంటుంది. వింటూ పార్కులో చెట్టుకింద ప్రశాంతంగా కళ్ళుమూసుకు కూర్చోవటం ఒక మంచి అనుభూతిగా ఉంది భరద్వాజకు.



మొన్నటిదాకా పెళ్ళే వద్దన్నావ్... ఇప్పుడేంటి చెప్పాపెయ్యకుండా ఇంత హఠాత్తుగా పెళ్ళికి ఒప్పుకున్నావ్ అడిగాడు వంశీ స్నేహితుడ్ని.

"పెళ్ళిలో వీడియో తీస్తారట" అందుకని... చెప్పాడు మురళి.

ఏమిటలా అలసటగా కనిపిస్తున్నావు. దిగులుగా నీరసంగా మరింత పెద్దవాడిలా కనిపిస్తున్న రామారావుని అడిగాడు.

ఏముంది భరద్వాజ! పిల్లలు తగ్గారు. ఏదో ఈతిబాధలు ఉన్నంతకాలం తప్పేట్టులేదు. నిట్టూర్పు తీసుకుని చెట్లకు ఆనుకుని కళ్లు మూసుకున్నాడు రామారావు.

ఒక నీకెందుకీ బాధ. హాయిగా కృష్ణారామా అనుకుంటూ విశ్రాంతి తీసుకోక. ఈ వయసులో ఇంకా పాఠాలూ చెప్పే ఓపిక ఎక్కడుటుంది.

అదోలా నవ్వాడు రామారావు. నిజమే ఓపిక ఉండదు శరీరంలో కాని కడుపులో అకలి ఉంటుందికదా.. నా ప్రాణానికి అదోకటి వుందికదా పిడికెడు మెతుకులు పెట్టాలికదయ్యా.

భరద్వాజ మనసులో కలుక్కుమంది. చప్పున ఏమి అనలేకపోయాడు. ఏవేవో ఆలోచనలు మనసుని వికలంచేశాయి.

వృద్ధాప్యంలో విశ్రాంతిగా కృష్ణారామా అనుకుంటూ కూర్చోవటం పెట్టిపుట్టిన వాళ్ల పుణ్యం చాలామందికి అదొకశాపం . నోట్లో అక్షరం ముక్క వుంది కనుక కాస్త గౌరవంగా పొట్టపోసుకోగలుగుతున్నాను. చూసే దిక్కులేక ఆకలిలీరే మార్గం లేక ఆదరించే వారులేక ఆత్మహత్యలకు పాల్పడే నిర్భాగ్యులెందరో ఈ సమాజంలో...''

భరద్వాజ ఈ విషయం మీద ఎక్కువ చర్చించలేకపోయాడు. కాసేపు ఇద్దరూ ఎవరి ఆలోచనలో వారు మౌనంగా కూర్చున్నారు. దూరం నుండి సుందరకాండ వినవస్తోంది. భరద్వాజ మనసులో ఏవేవో ఆలోచనలు కెరటాల్లా ఎగిరిపడుతున్నాయి. తను తన కుటుంబం తన జీవితం తప్ప మరో ఆలోచన తనకి పట్టలేదు. ఇతరుల కష్టసుఖాలు తన మనసులో ఏనాడూ చోటు చేసుకోలేదు. ఇప్పుడురామారావు మాటలతో అతనిలో ఏదో కొత్త కదలిక మొదలైంది.

ఆ రోజు రాత్రి కస్తూరితో చాలాసేపు చర్చించాడు. మనసులో అస్తవ్యస్తంగా ఉన్న ఊహలకు రూపకల్పన చేసుకున్నాడు. లంకంత కొంప ఉంది కావాలంటే రెండు షెడ్సు వేయిద్దాం. ఈ ఇల్లు అమ్మేసి వాళ్ళ దగ్గరికి రమ్మంటున్నారు పిల్లలు . వాళ్ళదగ్గరికి వెళ్ళటానికి మనకింకా సమయముంది. ఇల్లు అమ్మి గడుపుకోవలసిన అవసరం ఆర్థికంగా మనకులేదు. కస్తూరీ నువ్వూ బాగా ఆలోచించు. మన ఇంటిని సంధ్యారామంగా మార్చాలని ఉంది. దిక్కుమొక్కులేక వార్ధక్యంతో, ఆకలితో రోగంతో అలమటిస్తున్న నిర్భాగ్యులకు కొందరికన్నా కాస్త ఆలంబన ఇద్దాం..''

కస్తూరి అర్థంచేసుకుంది. ఇంకా మీకెందుకీ శ్రమ. హాయిగా విశ్రాంతి తీసుకోక... అని అనలేకపోయింది. రిటైరయ్యాక ఈ కొద్ది రోజులలోనూ ఆయన పడుతున్న మానసిక అవిశ్రాంతి బాధ గమనిస్తూనే ఉంది. ఈ మాటలు అంటున్నప్పుడు భరద్వాజ కళ్ళలో కనిపిస్తున్న కొత్తకాంతి ఆమెకు ఆనందాన్నిచ్చింది. ఏదో ఒక మంచివ్యాపకం మనిషికి అవసరం తినటం తిరగటం ఊపిరి పీల్చుకోవటం మాత్రమే కాదు బ్రతుకంటే జీవచైతన్యంకావాలి. అదే నిజమైన బ్రతుకు. నిజంగా ఒక మనిషి మృతప్రాయుడు కాకుండా జీవించి ఉన్నాడనిపించే చైతన్యం చాలా అవసరం'అనుకుంది.

రేపు రామారావుగార్ని పిలిపించండి అందరు కలిసి ఒక సంధ్యారామానికి మంచి రూపకల్పన చేద్దాం. మీరు ఉత్సాహంగా చురుగ్గా ఎప్పటిలా ఉండటమే నాకు ముఖ్యం అంది మనస్ఫూర్తిగా.

ఇప్పుడు భరద్వాజ కెంతో ఆనందంగా ఉంది. విశ్రాంతిగా తృప్తిగా ఉంది. కొత్త ఉత్సాహంతో ముఖం కాంతివంతంగా కళ కళలాడుతోంది. ఒక్కసారిగా ఎంతో చురుగ్గా వయసు సగం తగ్గిపోయినట్లు హుషారుగా కార్యోన్ముఖుడైన భరద్వాజను చూసి తృప్తిగా నవ్వుకుంది కస్తూరి.

మా కుక్క చాలా గొప్పదండి...
అని ఎలా చెప్పగలుగుతున్నావ్!
ఎలానా? "మా కుక్క వీధికుక్కలా ఎవరినీ కరవదు. బాగా తెలిసినవారినే కరుస్తుంది చెప్పాడు మురళి.

పి.సురేష్‌కుమార్,
హైదరాబాద్

